



అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక



అనంతపురం
శ్రీ సత్యసాయి
5
సోమవారం 30 - 12 - 2024

# జిల్లాలో చీటీల ముసుగులో మోసాలు

# బాధితుల ఆవేదన

## చీటీల వ్యాపారం, స్నేహం పేరుతో మోసపోతున్న మహిళలు

అనంతపురం, డిసెంబర్ 29 (అనంత ప్రభ)
జిల్లాలో చీటీల వ్యాపారం, వారం వడ్డీ వ్యాపారాల పేరుతో కొందరు మహిళలు బంధుత్వం, స్నేహం పేరును ఉపయోగించి సామాన్య ప్రజలను మోసం చేస్తుండటం ఆందోళన కలిగిస్తోంది. బంధుత్వం, స్నేహం పేరుతో తమ ఆస్తులు, డబ్బు కోల్పోయి మోసపోయిన బాధితులు న్యాయం కోసం పోలీసులను ఆశ్రయించినా న్యాయం జరగకపోవడంతో నిరాశ చెందుతున్నారు.

బాధితుల ఆవేదన

ప్రైవేట్ చీటి వ్యాపారాల పేరుతో జరుగుతున్న మోసాలపై పోలీసులు తగిన చర్యలు తీసుకోవడం లేదని, జిల్లాలో ఇలాంటి సంఘటనలు ఎన్నో జరిగినా పోలీసులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని బాధితులు ఆరోపిస్తున్నారు. న్యాయం చేయాల్సిన పోలీసులు తగిన చర్యలు తీసుకోకుండా కోర్టుకు వెళ్లి తేల్చుకోవాలని చెప్పడం బాధితుల ఆవేదనను మరింత పెంచుతోంది. మహిళలు మోసపోయినప్పుడు పోలీసుల నుండి రక్షణ ఆశించినా, వారు సమస్యను సీరియస్‌గా తీసుకోవడం లేదని బాధితులు చెబుతున్నారు.

పోలీసుల నిర్లక్ష్యం, మీడియాపై నిందలు

బాధితులు ఎస్పీ, డిఎస్పీ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం లేకపోవడంతో మీడియాను ఆశ్రయిస్తున్నారు. మోసపోయిన మహిళలు తమ ఆవేదనను మీడియా ద్వారా వ్యక్తం చేస్తున్నప్పటికీ, అయితే, మీడియా వారి ఆవేదనను ప్రచురించిన తర్వాత కొందరు మహిళలు మీడియాపైనే లేనిపోని నిందలు వేయడంతో పాటు కొందరు మహిళలు మీడియా వారిపై బ్లాక్ మెయిల్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. సుప్రీం కోర్టు సూచనలను ఉల్లంఘిస్తూ విలేకరులపై దాడులకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి.

కఠిన చర్యల అవసరం

అనంతపురం జిల్లాలో చీటి వ్యాపారాల పేరుతో జరుగుతున్న మోసాలు సామాజిక సమస్యగా మారింది. కొందరు మహిళలు ప్రైవేట్ చీటీల వ్యాపారాన్ని దుర్వినియోగం చేసి, సామాన్య ప్రజలను ఆర్థికంగా నష్ట పరిచినట్లు స్పష్టమవుతోంది. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలి. ప్రజల నమ్మకాన్ని దుర్వినియోగం చేస్తూ చీటీల వ్యాపారం పేరిట జరుగుతున్న మోసాలను పూర్తిస్థాయిలో విచారించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. పోలీసులు కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. ప్రైవేట్ చీటి వ్యాపారాలపై నియంత్రణ విధించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి. ఈ సంఘటనలపై పోలీస్ శాఖ సీరియస్‌గా స్పందించి బాధితులకు న్యాయం, భద్రత కల్పించాలి. సమాజంలో నమ్మకాన్ని దెబ్బతీసే ఇలాంటి ఘటనాలను అరికట్టడానికి ప్రభుత్వం, న్యాయ వ్యవస్థ, మీడియా కలిసి పని చేయాల్సిన అవసరం ఉంది

## జిల్లా ప్రజలకు 2025 నూతన సంవత్సరం శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్




అనంతపురం, డిసెంబర్ 29 (అనంత ప్రభ)
31-12-2024 తేదీ రాత్రి జిల్లా కేంద్రం మరియు ఇతర ముఖ్య పట్టణాలలో పోలీసుల ఆంక్షలు ఇవే...
జాతీయ రహదారులు %�డ% మిగితా రహదారులు, పబ్లిక్ స్థలాలలో వేడుకలు అనుమతించబడవు... టపాసులు కాల్చడ%శీ% నిషేధ%శీ.
%మద్యం మత్తులో వాహనాలు నడపరాదు. విచక్షణ రహితంగా, స్పీడ్ గా బైక్, కారు, ఇతర వాహనాలు నడిపి ప్రాణాలకు ముప్పు తెచ్చుకోవద్దు. అలాంటి రైడర్స్ పై మోటార్ వెహికల్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుంది.
మద్యం దుకాణాలను మరియు రెస్టారెంట్లు బార్ లను నిర్ణీత సమయంలో మూసివేయాలి.
ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో పెట్రోలింగ్ ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా అనంతపురంలో భారీ ఎత్తున పోలీసు బందోబస్తు చేపట్టనున్నారు
రోడ్లపై యువత మద్యం సేవిస్తూ, వీధుల్లో నడుస్తూ, బైక్స్ పై తిరుగుతూ ఇతరులను ఇబ్బంది పెట్టే విధంగా మాట్లాడడం, కామెంట్ చేయరాదు. ముఖ్యంగా మహిళలు / బాలికలపై కామెంట్ / టీజింగ్ లకు పాల్పడితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోనున్నారు
గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ ప్రజలను భయబ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవు
స్నేహపూర్వక వాతావరణం లో సన్నిహితులతో మరియు కుటుంబ సభ్యుల తో న్యూ ఇయర్ వేడుకలు జరుపుకోవాలని సూచన
నిబంధనలకు లోబడి నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలి. 31 వ తేదీ రాత్రి నుండీ ప్రత్యేక తనిఖీలు నిర్వహించనున్నారు
ఎక్కువ శబ్దాలు వచ్చే డీజే సౌండ్ సిస్టం వంటివి ఏర్పాటు చేస్తే కేసులు నమోదు చేస్తాం.
మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు. డ్రంకన్ డ్రైవ్ పై పక్కాగా చర్యలు
ద్విచ్రవాహనాల సైలెన్సర్ లు తీసేసి, విన్యాసాలు చేస్తూ అధిక శబ్దాలు చేస్తే వాహనాలు సీజ్ చేసి కేసు నమోదు చేస్తాం
తల్లిదండ్రులు నూతన సంవత్సరం సందర్భంగా పిల్లలపై ప్రత్యేక దృష్టి పెట్టాలి.
ప్రజా శాంతికి విఘాతం కలిగించేలా ఎవరైనా ప్రయత్నిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా కోరుతున్నాము.
జిల్లా ఎస్పీ గారి ఆదేశాల ప్రకారం నూతన సంవత్సర వేడుకలు అర్ధరాత్రి 01:00 గంటలోపే ముగించాలి. ఆ తర్వాత ఏ విధమైనటువంటి వేడుకలు అనుమతించబడవు
క్రొత్త సంవత్సర వేడుకలు ఎవరి జీవితాల్లో, కుటుంబాల్లో విషాదం మిగల్చరాదు
శాంతిభద్రతల పరిరక్షణలో ఎప్పటిలాగే అందరూ సహకరించాలని విజ్ఞప్తి
జిల్లా అంతటా సెక్షన్ 30 పోలీస్ యాక్ట్ అమల్లో ఉంటుంది. సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ల వద్ద నుండి ముందస్తు అనుమతి లేకుండా ఎటువంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించరాదు

# మెగా బిందు సేద్య పథకాన్ని పున ప్రారంభించాలి

- 70 శాతం పనులు పూర్తి, 30% పెండింగ్.
- ఉరవకొండ:25,714 ఎకరాల రైతులకు లబ్ధి
- కూడేరు మండలం :12185. ఎకరాలు
- బెలుగుప్ప మండలం 12605 ఎకరాలకు లబ్ధి.


మాలపాటి శ్రీనివాసులు

ఉరవకొండ, డిసెంబర్ 29 (అనంత ప్రభ)
70 శాతం పనులు పూర్తి అయి కేవలం 30 శాతం పనుల తో పెండింగ్ తో మెగా బిందు సేద్య పథకాన్ని తక్షణమే పున ప్రారంభించాలని సీనియర్ పాత్రికేయుడు మాలపాటి శ్రీనివాసులు, గ్రామీణ సేవా సమితి అధ్యక్షులు రాష్ట్ర ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ను ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. బిందు సేద్య పథక అమలుపై ఆయన ఇజ్రాయిల్ దేశాన్ని పర్యటించి అమలుకై అప్పటి ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చారు.
ఈ క్రమంలో రైతు సంక్షేమమే ధ్యేయంగా అప్పట్లో తెలుగుదేశం ప్రభుత్వం సామూహికబిందుసేద్య పథకాన్ని ప్రయోగాత్మకంగా చేపట్టింది. ఆనాటి ఎమ్మెల్యే ప్రస్తుత ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ చూపిన చొరవ ఎంతో ఘనమైనది
. వైసీపీ ప్రభుత్వం దీన్ని మూలను పడేసింది. రైతుల ఆశ లపై నీళ్లు చెల్లింది. ప్రభుత్వం మారింది పరిస్థితులు మారాయి. నాటి ఎమ్మెల్యే నేటి ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అతి సన్నిహితుడు. నడిపే శక్తిమంతుడు. ఆగిపోయిన మెగా బిందు సేద్య పథకాన్ని పున ప్రారంభించి ఉరవకొండ నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందంటూ గ్రామీణ సేవా సమితి అధ్యక్షులు, సీనియర్ రిపోర్టర్ మాలపాటి శ్రీనివాసులు మంత్రికి ఓ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.
జిల్లాలో ఉరవకొండ నియోజకవర్గంలో "సామూహిక మెగా బిందుసేద్యం" పథకాన్ని శ్రీకారం చుట్టారు. మంత్రి పయ్యావులకు ఇవన్నీ తెచ్చింది. సుమారు 50 వేల ఎకరాలకు నీరిందించే ప్రయత్నం ఇదిరైతుల్లో ఆనందం వెల్లివిరిసింది.
రూ842 కోట్ల రూపాయల అంచనా వ్యయంతో 2017 డిసెంబర్‌లో పనులు ప్రారంభించారు. 2019కి దాదాపు 70 శాతానికి పైగానే పనులు పూర్తయ్యాయి. అయితే ఎక్కడ గొంగళి అక్కడే

6లో

# నూతన సంవత్సర వేడుకల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలి...

శ్రీ సత్య సాయి జిల్లా, డిసెంబర్ 29 (అనంత ప్రభ)
30 పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున పోలీసుల నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు...
ఈ వేడుకల సందర్భంగా ప్రకటన విడుదల చేసిన జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న ఐపీఎస్ గారు ...
జిల్లాలో నూతన సంవత్సర వేడుకలు ఆరోగ్య కరమైన వాతావరణం లో జరుపుకోవాలని జిల్లా ఎస్పీ గారు సూచించారు.
30పోలీస్ ఆక్ట్ అమలు లో ఉన్నందున ప్రజలందరూ పోలీస్ నిబంధనలు పాటించాలని మరియు ప్రజలందరూ కూడా పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.
నిబంధనలు అతిక్రమించిన వారిపై చట్టరీత్యా చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ శ్రీమతి వి రత్న ఐపీఎస్ గారు హెచ్చరించారు.
బహిరంగ ప్రదేశాల్లో , రోడ్లపై ఎటువంటి వేడుకలకు అనుమతి లేదన్నారు.
రాత్రి 10 గం. తరువాత పోలీసులు వాహనల తనిఖీ చేపట్టున్నదున ఆత్యవసరమైతేనే బయటకు రావాలని సూచించారు.
అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో ముఖ్యమైన జంక్షన్‌లు అదే విధంగా ముఖ్యమైన ప్రదేశాలలో పికెట్‌లు వేయడం జరుగుతుందని తెలిపారు.
నూతన సంవత్సర వేడుకలలో బాగంగా డిసెంబర్ 31 రాత్రి యువకులు మద్యం సేవించి వాహనాలు నడపడం వలన రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని, అదే విదంగా కొంత మంది మద్యం మత్తులో గ్రూప్ లుగా ఏర్పడి గొడవలు జరిగి శాంతిభద్రతల



సమస్యలు తలెత్తే అవకాశం ఉన్నందున వాటిని దృష్టిలో ఉంచుకొని నూతన సంవత్సర వేడుకలలో ప్రజలు పాటించవలసిన నియమ నిబందనలను జిల్లా ఎస్పీ గారు వెల్లడించారు.
2025 కొత్త సంవత్సరాన్ని ప్రశాంతమైన వాతావరణంలో సంతోషంగా జరుపుకోవాలని సూచించారు
మద్యం దుకాణాలు మరియు రెస్టారెంట్లు నిర్ణీత సమయంలో మూసివేయాలి .
బైక్ రేసులు, రాష్ డ్రైవింగ్ ద్విచక్ర వాహనాలకు సైలెన్సర్స్ తీసివేసి అధిక శబ్దాలతో వాహనాలు నడపడం వలన ప్రజా జీవనానికి భంగం కలిగే అవకాశం ఉన్నందున వాటిని నిషేధింపబడినది,
వీటిని అతిక్రమించిన యెడల పోలీసులు చట్టపరంగా చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.
ప్రజలందరూ తమ తమ ఇళ్లలోనే వారి కుటుంబ సభ్యులతో వేడుకలు చేసుకోవాలనీ,
తల్లిదండ్రులు కూడా వారి పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు.
నూతన సంవత్సర వేడుకల ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలని ఎస్పీ గారు ఆకాంక్షించారు.

# రతన్ టాటాను ఆదర్శంగా తీసుకోవాలి





యాడికి, డిసెంబర్ 29 (అనంత ప్రభ)
భారతదేశ ప్రముఖ పారిశ్రామికవేత్త సేవా కార్యక్రమాల సృష్టికర్త అయిన రతన్ టాటాను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని విజన్ హై స్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ తెలిపారు. రతన్ టాటా జయంతి సందర్భంగా యాడికి మండల పరిధిలోని వీరారెడ్డిపల్లి గ్రామంలో విజన్ హైస్కూల్ విద్యార్థులు మరియు గ్రామ ప్రజల ఆధ్వర్యంలో రతన్ టాటా గారి జయంతిని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విజన్ హైస్కూల్ కరస్పాండెంట్ విశ్వనాథ్ మాట్లాడుతూ గుండుసూది నుండి విమానం వరకు ఉప్పు నుండి అనేక వినియోగ వస్తువుల తయారీ పరిశ్రమలను స్థాపించి భారతదేశంలోనే కాకుండా ప్రపంచ పారిశ్రామిక వ్యాపార రంగంలో అగ్రగామిగా రతన్ టాటా నిలిచారని, సామాన్యులు అనుభవించే నానో కార్ల తయారీకి కారణమైన గొప్ప వ్యక్తి రతన్ టాటా అని కొనియాడారు, తన సంపదలో సగం సేవా కార్యక్రమాలకు ఖర్చు చేసి దేశభక్తిని చాటుకున్న గొప్ప మానవతావాది అని తెలియజేశారు, టిడిపి నాయకుడు జల్లా గంగిరెడ్డి మాట్లాడుతూ కరోనా మహమ్మారి ప్రపంచాన్ని వణికిస్తున్న సమయంలో అనేక ప్రైవేటు వైద్య ఆరోగ్య సంస్థలు ప్రజలను పీల్చి పిప్పి చేసిన ఉదంతాలు ఎన్నో ఉన్నాయని, కానీ మహోన్నత వ్యక్తి అయిన రతన్ టాటా తన కంపెనీల లాభాల నుండి దాదాపు 1500 కోట్ల రూపాయలు భారత దేశ ప్రభుత్వానికి విరాళంగా ఇచ్చారని, అనేక ఆరోగ్య వైద్య సంస్థలు గ్రామీణ అభివృద్ధి, విద్యాసంస్థలు, పరిశోధనా సంస్థలు మొదలైన వాటిని నెలకొల్పి దేశ ప్రజల కోసం తన వంతు బాధ్యతను నిర్వహించారని, తన సంపాదన కంటే ప్రజల సంక్షేమం ముఖ్యమని భావించిన మానవతావాది అని రతన్ టాటాను కొనియాడారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, ప్లాస్టిక్ నిషేధం గురించి విజన్ విద్యార్థులు చేసిన కృత్యములు గ్రామ ప్రజలను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ జల్లా సుగుణ, విజన్ ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# గ్రామాలలో పట్టించుకోలేని సచివాలయ అధికారులు

ఆదోని, డిసెంబర్ 29 (అనంత ప్రభ)
ఆదోని మండలంలోని కపటి గ్రామంలో డ్రైనేజీ పరిశుభ్రం లేనందువలన దోమల వలన ప్రజలకు లేనిపోని సమస్యలు ఏర్పడుతున్నాయి డెంగ్యూ మలేరియా కొన్ని రకములైన జబ్బులు రాకుండా ఉండడానికి డ్రైనేజీ కాలువలను మరియు దోమల పొగ సాయంత్రం పూట వేయించాలని కోరారు పరిశుభ్రముంచాలని సచివాలయ సిబ్బందికి గ్రామ సర్పంచ్ %ంష% కాలనీ వాసులు కోరుతున్నారు 29 డిసెంబర్ తాను నివాసం దగ్గర డ్రైనేజీ కాలువను శుభ్రంగా ఉంచుకోవాలి అని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ యువ నాయకుడు కూటమి ప్రభుత్వం వచ్చే ఏడు నెలలు అవుతుంది గ్రామాలలో ఒక్క పని అంటే ఒక పని గానీ ఇంతవరకు కాలే ఒక రోడ్లు సమస్యలు డ్రైనేజీ సమస్య విద్యుత్ సమస్య మా ఇంటి ముందు కొత్తగా కరెంట్ ఫోల్ పెట్టారు దానికి ఇంతవరకు ఓ బజార్ లైట్ వేయించలేకపోయారు అందులో భాగంగా కపటీ గ్రామంలో రోడ్లు సమస్యలు వస్తే నేను చెప్పాల్సిన



అవసరం ఉండదు తిరగే వాళ్లకు తెలుస్తుంది మన పక్క గ్రామంలో నేను ఎంక్వయిరీ చేసిన పక్క గ్రామంలో పనులు జరుగుతున్నాయి మన గ్రామంలో ఎందుకు పనులు జరగడం లేదని అన్నారు ఇట్లు కపటి గ్రామ వైఎస్ఆర్సిపి యువ నాయకుడు గంధాల వినోద్ కుమార్...

# ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు సంపాదించుకున్న విష్ణు భగవాన్




యాడికి, డిసెంబర్ 29 (అనంత ప్రభ)

పురాతన నాణెముల సేకరణలో విశేషమైన ప్రతిభ కనబరిచిన కారణంగా యాడికి పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ విష్ణు భగవాన్ కు ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో చోటు కల్పించారు. ఈ సందర్భంగా విష్ణు భగవాన్ మాట్లాడుతూ నేను సేకరించిన పురాతన నాణెములను పరిశీలించి నాకు ఛాంపియన్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో స్థానం కల్పించి అవార్డును ప్రకటించినారని, ఈ అవార్డును ఈనెల 31వ తేదీ గుజరాత్ లో ప్రధానం చేస్తారని తెలిపారు. అవార్డు దక్కించుకున్న విష్ణు భగవాన్ ను అధికారులు, తోటి సహోద్యోగులు, మిత్రులు, గ్రామ ప్రజలు అభినందించారు

# మెగా బిందు సేద్య పథకాన్ని పున ప్రారంభించాలి

ఐదవ పేజి తరువాయి

అన్నచందంగా మారింది

జీడిపల్లి, పీఏబీఆర్, ఎంపీఆర్, జలాశయాల ద్వారాహంద్రీనీవా కృష్ణాజలాలను ఎత్తిపోసి, బిందుసేద్యం ద్వారా 50 వేల ఎకరాలకు నీటిని అందించాలనేది ఈ పథకం లక్ష్యం. మిడ్ పెన్నార్ జలాశయం, పెన్నా అహోబిళం రిజర్వాయర్ ల ఎడమ కాలువల నుంచి.. ఉరవకొండ మండలంలో 25 వేల 714 ఎకరాలకు డ్రిప్ పద్ధతిలో సాగునీరు అందించాలని ప్రతిపాదించారు.

పీఏబీఆర్ ద్వారా కూడేరు మండలంలో 12,185 ఎకరాలకు, జీడిపల్లి జలాశయం నుంచి బెలుగుప్ప మండలంలో 12వేల 605 ఎకరాలకు కూడా నీరందాల్సి ఉంది.

డ్రిప్ ద్వారా 3 పంటలు పండించుకునే రైతులకు ప్రయోజనం చేకూర్చే లక్ష్యంతో చేపట్టిన ఈ పథకంలో రైతులు పండించిన ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభించేలా అక్కడే ప్రాసెసింగ్ చేసే వ్యవసాయ ఆధారిత పరిశ్రమలను నెలకొల్పాలని ప్రణాళిక చేశారు. స్థానికంగానే పరిశ్రమలు ఏర్పాటు చేస్తే రైతులతో పాటు, వారి కుటుంబ సభ్యులకు అక్కడే ఉపాధి కల్పించాలని భావించారు. మళ్లీ తెలుగుదేశం ప్రభుత్వం వచ్చింది,అర్ధాంతరంగా ఆగిపోయిన మెగా బిందు సేద్య పథకాన్ని ప్రారంభించి మూడు పంటలు పండేలా చేయాలని ఉరవకొండ నియోజకవర్గం రైతులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు

డ్రిప్ అందుబాటులోకి వచ్చుంటే రైతులు 3 పంటలు పండించుకుంటారని,మిగిలిపోయిన 30% పనులను పూర్తి చేసి,ప్రయోగాత్మకంగా తయారు చేసిన మెగా బిందుసేద్యం పథకాన్ని పూర్తి చేస్తారని రైతులు కొండంత ఆశతో ఎదురుచూస్తున్నారని శ్రీనివాసులు తెలిపారు

పయ్యావుల కేశవ్ నిరుద్యోగులకు ఇటీవల జాబ్ మేళా నిర్వహించారు, అలాగే మోటార్ వాహన చోదకులకు సిబిరం ఏర్పాటు చేసి డ్రైవర్లకు లైసెన్సులు ఇప్పించిన ఘనత దక్కుతోంది. ఆగిపోయిన బిందు సేద్య పథకాన్ని పున ప్రారంభించి రైతు కళ్ళల్లో ఆనందాన్ని చూపించి రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని నిరూపించుకోవాల్సింది ఉందని మాలపాటి శ్రీనివాసులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# టెంకాయల అమ్మక హక్కు వేలం నిర్వహణ



ఆత్మకూరు, డిసెంబర్ 29 (అనంత ప్రభ)

అనంతపురం జిల్లా , ఆత్మకూరు మండలం , పంపనూరు గ్రామములో వెలసిన శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవస్థానం నందు తేది 30-12-2024 , సోమవారం సాయంత్రం 4 గంటలకు దేవస్థానము ఆవరణలో టెంకాయలు అమ్ముకొను హక్కు వేలము నిర్వహించబడును .కావున ఈ బహిరంగ వేలము నందు పాల్గొనువారు దేవదాయ శాఖ నిబంధనలకు లోబడి పాల్గొనవలెను, ఈ వేలము హిందు దేవదాయ ధర్మదాయ శాఖ అధికారుల సమక్షంలో నిర్వహించబడునని ఆలయ కార్య నిర్వహణ అధికారి బి. బాబు తెలియజేశారు.

# నేడు కూడేరు ఐకెపిలో కిశోర వికాసం పై శిక్షణ కార్యక్రమం



కూడేరు, డిసెంబర్ 29 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో సోమవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు కిషోర్ వికాస పై శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఐసిడిసి సూపర్వైజర్ రాజేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఐసిడిసి ప్రాజెక్టు సిడిపిఓ శ్రీదేవి హాజరు అవుతారు అని తెలిపారు. సమాజంలో బాల్య వివాహాలు చేసుకోవడం వల్ల జరిగే అనర్థాలు ను ఈ శిక్షణ కార్యక్రమంలో తెలియజేస్తున్నట్లు ఆమె తెలిపారు.










# డయాబెటిస్ రోగుల కోసమే ఈ తియ్యని పాయసం రెసిపి



**Thank You!**

Your payment request has been successfully recorded. Please quote your transaction reference number for any queries relating to this request.

| | |
|---|---|
| Transaction Reference Number : | YCPI2424409005 |
| Transaction Date and Time : | 28-08-2024 17:46:53 |
| Service Number : | 7231304037167 |
| Service Type : | SL |
| Circle Name : | ANANTAPUR |
| ERO code : | 723 |
| Arrear Amount : | 0.0 |
| Current Demand : | 1514.0 |
| ACD Amount : | 0.0 |
| Reconnection Fee : | 0 |
| Total Amount : | 1514.00 |

Make another Payment | Print

డయాబెటిస్ రోగులు టేస్టీ పాయసాలకు దూరంగా ఉండాల్సిందేనా? జీవితాంతం నోరు కట్టేసుకోవాల్సిందేనా? అవసరం లేదు. ఇలా తీయడి పాయసాలు తయారుచేసుకుని తినవచ్చు. వీటిని తినడం వల్ల స్వీట్ తిన్న ఫీలింగ్ కలుగుతుంది. స్వీట్ క్రేవింగ్స్ కూడా తీరుతాయి. వీటిని తయారుచేయడం చాలా సులువు. పైగా ఇందులో చక్కెర, బెల్లం వంటివి వినియోగించము. కాబట్టి ఆరోగ్యం కూడా.

కావాల్సిన పదార్థాలు

పాలు - రెండు కప్పులు

కుంకుమ పువ్వు - అయిదు రేకులు

ఆర్టిఫిషియల్ చక్కెర గుళికలు - మూడు టీస్పూన్లు

బియ్యం - పావు కప్పు

పిస్తాలు - నాలుగు

యాలకుల పొడి - అర స్పూను

తయారీ ఇలా

1. పాలు ముందుగా మరిగించి పక్కన పెట్టుకోవాలి.
2. బియ్యాన్ని ముందుగానే మూడు గంటల పాలూ నానబెట్టాలి. వాటిని నీళ్లు వడకట్టి మెత్తగా రుబ్బుకోవాలి.
3. చిన్న గిన్నెలో పాలు వేసి, కుంకుమ పూలను నానబెట్టాలి.
4. పిస్తా పప్పును తరగి పక్కన పెట్టుకోవాలి.
5. మరిగించిన పాలను గిన్నెలో వేసి స్టవ్ మీద పెట్టుకోవాలి.
6. చిన్న మంటపై ఉడికించాలి. అందులో బియ్యం పేస్టును వేసి గరిటెతో తిప్పుతూ ఉండాలి.
7. అందులో పచ్చి యాలకుల పొడి కూడా వేసి కలపాలి.
8. ఆర్టిఫిషియల్ చక్కెర గుళికలను మెత్తటి పేస్టులా చేసి వాటిని వేసి కలపాలి. చిక్కని పాయసంలా అయ్యాక స్టవ్ కట్టేయాలి.
9. పిస్తా పప్పును సన్నగా తరిగి పైన చల్లుకోవాలి. టేస్టీ పాయసం రెడీ అయినట్టే.

# వేసవిలో ఇన్ఫ్లమేషన్ తగ్గించే మూలికలు ఇవే..!

వేసవి కాలం ఇన్‌ఫ్లమేషన్ సీజన్. ఈ సీజన్‌లో ఉష్ణోగ్రతలు అధికంగా ఉంటాయి.. ఇవి శరీర రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తాయి. ఇది ఇన్‌ఫ్లమేటరీ రెస్పాన్స్‌కు అవకాశం ఎక్కువగా కల్పిస్తుంది. మన శరీరంలో వాపు, మంట కారణంగా కడుపులో సమస్యలు, అలర్జీలు, తలనొప్పి, కీళ్ల నొప్పులు, చర్మంపై దద్దుర్లు వంటి అనేక సమస్యలకు దారి తీస్తుంది. మన శరీరంలోని ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను తగ్గించడానికి.. అనేక శక్తివంతమైన మూలికలు, సుగంధ ద్రవ్యాలు సహాయపడతాయి. ఇవి శరీరంలో ఇన్‌ఫ్లమేషన్‌తో పోరాడటంతో పాటు, రోగనిరోధక శక్తిని బలోపేతం చేస్తాయి. ఈ వేసవిలో మీ ఆరోగ్యానికి మేలు చేసే మూలికలు, సుగంధ ద్రవ్యాలు ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

పసుపు..

పసుపులో ఔషధ గుణాలు పుష్కలంగా ఉంటాయి. ఆయుర్వేదంలో అనేక వ్యాధుల చికిత్సలో పసుపును వినియోగిస్తారు. కర్కుమిన్ ఒక శక్తివంతమైన యాంటీఇన్ఫ్లమేటరీ ఏజెంట్‌గా పనిచేస్తుంది. పసుపు కీళ్లనొప్పులు, డయాబెటిస్, క్యాన్సర్ వంటి సమస్యల్లో వాపును తగ్గించడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. ఇది రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది, జీర్ణవ్యవస్థను శాంతపరచడానికి సహాయపడుతుంది. మీరూ తీసుకునే ఆహారం, పానీయాలలో పసుపు తీసుకుంటే మీ ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

అల్లం..

అల్లం అద్భుతమైన హెర్బ్. అల్లంలో జింజెరోల్స్, షోగోల్స్‌లో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలు ఉంటాయి. ఇవి శరీరంలో నొప్పి, వాపు, మంటను తగ్గించడానికి సహాయపడతాయి. అల్లంలోని ఔషధ గుణాలు.. రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తాయి, పొట్టకు ఉపశమనం కలిగిస్తుంది. వేసవికాలంలో మీ ఆహారంలో మసాలాగా అల్లాన్ని తీసుకుంటే మంచిది. అల్లం టీ తాగినా మంచిదే.

దాల్చిన చెక్క..

దాల్చిన చెక్కలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ, యాంటీ ఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇవి శరీరంలో మంటను తగ్గించడంలో సహాయపడతాయి. రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. దీనిని ఓట్ మీల్, స్మూతీస్, వంటల్లో మసాలాగా దాల్చిన చెక్కను తీసుకోండి.

ఈ మూలికలతో.. శరీరంలో మంట, వాపు తగ్గుతాయి..!

వెల్లుల్లి..

వెల్లుల్లిలో శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. వెల్లుల్లి మీ డైట్‌లో చేర్చుకుంటే శరీరంలో ఇన్ఫ్లమేషన్ తగ్గిస్తుంది, రోగనిరోధక శక్తిని మెరుగుపరుస్తుంది. వెల్లుల్లిలో అల్లిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది యాంటీఆక్సిడెంట్‌గా పనిచేస్తుంది. ఇన్ఫ్లమేషన్ వల్ల కలిగే ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిని వంటల్లో వేసుకుని తీసుకోవచ్చు, పచ్చిగా తిన్నా మంచిదే.

రోజ్మేరీ..

రోజ్మేరీని మెడిటరేనియన్ వంటకాలలో ఎక్కువగా వాడుతూ ఉంటారు. రోజ్మేరీలో రోస్మరినిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శక్తివంతమైన యాంటీ ఇన్ఫ్లమేటరీ సమ్మేళనం. ఇది శరీరంలో మంటను తగ్గించడానికి సహాయపడుతుంది. రోగనిరోధక శక్తిని మెరుగుపరచి, జీర్ణక్రియను ప్రోత్సహిస్తోంది.

తులసి

తులసిలో ఇటాలియన్ వంటకాల్లో ఎక్కువగా వాడుతూ ఉంటారు. ఇందులో యూజీనాల్ అనే సమ్మేళనం ఉంటుంది, దీనికి యాంటీ ఇన్ఫ్లమేటరీ గుణాలు మెండుగా ఉంటాయి. తులసి జీర్ణక్రియను మెరుగుపరచడానికి, రోగనిరోధక శక్తిని పెంచడానికి తోడ్పడుతుంది. . దీనిని సలాడ్‌లలో మసాలాగా, పాస్తాలో వేసుకుని తినొచ్చు. ఉదయం పూట నాలుగు ఆకులు తిన్నా మంచిదే.



# నోటి పూతతో బాధపడుతున్నారా..? ఈ టిప్స్ ఫాలో అయితే త్వరగా తగ్గుతాయ్..!



గురవడం, డీహైడ్రేషన్, నిద్రలేమి, విటమిన్ బి12, సి లోపం, వైరల్, బ్యాక్టీరియా ఇన్ఫెక్షన్ల కారణంగా నోటి ఇన్ఫెక్షన్లు వచ్చే అవకాశం ఉంది. నోటి పూత నోటి లోపల, చిగుళ్ల అడుగుభాగం, బుగ్గలు, పెదవులు, నాలకపై కూడా వస్తూ ఉంటుంది. నోటు పూత ప్రాణాంతకం కానప్పటికీ.. వీటి కారణంగా తీవ్రమైన నొప్పి ఉంటుంది. నోటి పూత ఉంటే..కనీసం లిక్విడ్ ఫుడ్ తీసుకోవడానికీ కష్టంగా ఉంటుంది. కొన్ని ఇంటి చిట్కాలతో నోటి పూతను సులభంగా తగ్గించుకోవచ్చు. అవేంటో తెలుసుకోవాలంటే.. ఈ స్టోరీ చదివేయండి.

తేనె..

నోటి అల్సర్లను తగ్గించడానికి తేనె ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. నోటి పూత ఉన్నచోట తేనె రాయండి. తేనెలోని యాంటీమైక్రోబియల్ గుణాలు బ్యాక్టిరియాను నాశనం చేస్తాయి. తేనెలోని పోషకాలు.. సహజగుణాలు నోటి లోపల తేమ ఉండేలా చేసి, అల్సర్ల వల్ల

కలబంద..

మన చర్మానికి కలబంద వల్ల కలిగే అనేక ప్రయోజనాల గురించి మనందరికీ తెలుసు. నోటి పూతను తగ్గించడానికి కలబంద సమర్థవంతంగా పని చేస్తుంది. మీరు నోటి పూతతో బాధపడుతుంటే.. తాజా కలబంద గుజ్జును వాటిపై అప్లై చేయండి. కలబందలోని యాంటీసెప్టిక్ గుణాలు.. నోటి అల్సర్ల నుంచి త్వరగా ఉపశమనం ఇస్తాయి.

గసగసాలు..

శరీరంలో వేడి పెరిగినా.. నోటి అల్సర్లు వస్తాయి. మన బాడీలో వేడిని తగ్గించడంలో గసగసాలు సహాయపడతాయి. ఒక టేబుల్ స్పూన్ పొడిచేసిన గసగసాలకు, అంతే పరిమాణంలో పంచదారను జతచేసి, సమస్య తగ్గే వరకు రోజూ రెండు లేదా మూడు సార్లు తీసుకుంటే త్వరగా తగ్గుతాయి.

నెయ్యి..

నెయ్యి వాపును తగ్గిస్తుంది, నోటి అల్సర్లతో బాధపడేవారికి.. నెయ్యి గొప్ప ఔషధంలా పనిచేస్తుంది. మీ వేలితో కొద్దిగా స్వచ్ఛమైన నెయ్యి తీసుకొని అల్సర్‌లపై రాయండి. కొద్దిసేపు అలాగే ఉంచి, ఆ తర్వాత సాధారణ నీటితో మీ నోటిని శుభ్రం చేసుకోండి. రోజుకు ఒక్కసారైనా ఇలా చేస్తే.. మీ త్వరితగతిన ఉపశమనం లభిస్తుంది.

నమలడం వల్ల ఈ సమస్య దూరం అవుతుంది.

# నవ్వాను, ఏడ్చాను.. ఎన్నో కలలు కన్నా.. చివరికి , మిస్టర్ బచ్చన్ హీరోయిన్ షాకింగ్ పోస్ట్





మరికొద్దిరోజుల్లో 2024కు ఎండ్ కార్డ్ పడనుంది. పాత క్యాలెండర్ ప్లేస్‌లో కొత్త క్యాలెండర్ రానుంది. ఈ ఏడాది ఎన్నో విజయాలు, తీపి గుర్తులు, జ్ఞాపకాలు, ఆనందాలు , పరాజయాలు ఉన్నాయి. వాటన్నింటిని తలచుకుంటూ కొత్త సంత్సరంలోకి అడుగుపెడుతోంది ప్రపంచం. సామాన్యులే కాదు ప్రముఖులకు కూడా 2024 ఎన్నో జ్ఞాపకాలను అందించింది. ఇలాంటి మెమొరీస్‌ను పంచుకున్నారు యంగ్ బ్యూటీ భాగ్యశ్రీ బోర్సే.

ఈ ఏడాది తెలుగు చిత్ర పరిశ్రమలో భాగ్యశ్రీ బోర్సే అడుగుపెట్టారు. మాస్ మహారాజా రవితేజ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన మిస్టర్ బచ్చన్ సినిమాలో ఆమెకు హీరోయిన్‌గా అవకాశం దక్కింది. మంచి హైట్, వైట్ స్కిన్ టోన్ , హాట్ లుక్స్ ఉండటం భాగ్యశ్రీకి కలిసొచ్చే అంశం. మిస్టర్ బచ్చన్‌లో ఆమె అందాలను అద్భుతంగా చూపించి సినిమాకు హైప్ తీసుకొచ్చారు దర్శకుడు హరీష్ శంకర్. టీజర్, ట్రైలర్, పోస్టర్లలో భాగ్యశ్రీ నడుము, నాభి అందాలతో భాగ్యశ్రీ కుర్రాళ్లకు నిద్రలేని రాత్రులను మిగిల్చింది.

స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా ఆగస్ట్ 15న రిలీజైన మిస్టర్ బచ్చన్‌కు మిక్స్‌డ్ టాక్ వచ్చింది. సినిమా కంటే పాటలే అద్భుతంగా ఉన్నాయని సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు, యూట్యూబర్లు దర్శకుడు హరీష్ శంకర్‌ను ట్రోల్ చేశారు. దీనికి హరీశ్ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారనుకోండి అదే వేరే విషయం. అయితే మిస్టర్ బచ్చన్ రిలీజ్ కాకముందే భాగ్యశ్రీకి ఆఫర్లు క్యూకట్టాయి. అయితే తొలుత ఈ సినిమాకు ఆమె ఓకే చెప్పారు.

సినిమా రిజల్ట్ ఎలా ఉన్నా ఈ ముద్దుగుమ్మ క్రేజీ ఆఫర్లు పట్టేస్తోంది. వైజయంతీ మూవీస్, పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీలు కొత్త నిర్మించనున్న సినిమాలలో భాగ్యశ్రీని హీరోయిన్‌గా ఎంపిక చేసినట్లుగా ప్రచారం జరుగుతోంది. సోషల్ మీడియాలో యాక్టీవ్‌గా ఉండే భాగ్యశ్రీ బోర్సే ఎప్పటికప్పుడు సినిమాలు, తన షోలు, ఫోటోలు, ఇతర వివరాలను అభిమానులతో పంచుకుంటూ ఉంటారు. ట్రెండీ వేర్‌లో హాట్ హాట్ ఫోటో షూట్‌లు చేసి దానికి సంబంధించిన ఫోటోలను ఇన్‌స్టాలో షేర్ చేస్తుంటారు. కొద్దిరోజుల క్రితం వైట్ కలర్ టీ షర్ట్, బ్లూ జీన్స్ ధరించి నడుము అందాలను చూపిస్తూ భాగ్యశ్రీ చేసిన ఫోటో షూట్ ఇన్‌స్టాగ్రామ్‌లో వైరల్ అవుతోంది.

తాజాగా 2024కు ఎండ్ కాడ్ పడనున్న దశలో భాగ్యశ్రీ తన ఇన్‌స్టాలో ఓ ఎమోషనల్ పోస్ట్ పెట్టింది. 2024కి ఇంత త్వరగా ఎండ్ కార్డ్ పడుతుందంటే నమ్మలేకపోతున్నా .. కొత్త ప్రారంభంతో కొత్త ఏడాది మన ముందుకు రాబోతోందని ఆమె పేర్కొన్నారు. నేను నవ్వాను, ఏడ్చాను, ఎన్నో కలలు కన్నాను.. కష్టాలు చూశాను కానీ నేను చెప్పేది ఒక్కటే.. మీ అందరికీ నేను కృతజ్ఞురాలిని అంటూ భాగ్యశ్రీ పేర్కొన్నారు. ప్రస్తుతం ఆమె పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా.. కొత్త ఏడాది మీకు బాగా కలిసి రావాలని కోరుకుంటున్నామంటూ నెటిజన్లు కామెంట్స్ పెడుతున్నారు.




# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# రష్మిక మందన్నపై మహేష్ ఫ్యాన్స్ ఫైర్ .. అంతలా ఏం చేసిందంటే..





ఇప్పుడు ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో మోస్ట్ హ్యాపెనింగ్ హీరోయిన్ ఎవరైనా ఉన్నారు అంటే అది ఖచ్చితంగా నేషనల్ క్రష్ రష్మికా మందన్నానే అని చెప్పాలి. కాగా రష్మికా వరుస సెన్సేషనల్ హిట్స్‌తో తెలుగు మార్కెట్‌లోనే కాకుండా పాన్ ఇండియా లెవెల్లో పలు సినిమాలు చేస్తూ ఫుల్ గా బిజీగా ఉంది.

కాగా రష్మిక హీరోయిన్‌గా బాగానే సెటిల్ అయ్యినప్పటికీ మిగతా హీరోయిన్స్ నుంచి వేరు చేసేలా మంచి స్టార్డం ఉన్నప్పటికీ.. అదే ఇతర హీరోయిన్స్ నుంచి ఈమెని మరో విషయంలో కూడా సెపరేట్ చేస్తుంది. రష్మికకి సినీ పరిశ్రమలో ఎన్ని హిట్స్ తో మంచి ట్రాక్ రికార్డు ఉందో అదే విధంగా సోషల్ మీడియాలో కూడా పలు ట్రోల్స్, విమర్శలను తాను ఎప్పటి నుంచో ఎదుర్కొంటూ వస్తుంది.

తన లుక్స్ పరంగా కూడా ట్రోల్స్ పడేవి. రీసెంట్ గానే పుష్ప 2 ప్రమోషన్స్ లో తన లుక్ చూసి చాలా మంది మైఖేల్ జాక్సన్ లా ఉందంటూ కామెంట్స్ చేశారు. ఈ తర్వాత పీలింగ్స్ సాంగ్ లో తన హాట్ చూసి కూడా చాలా కామెంట్స్ వచ్చాయి. ఇలా రష్మిక విషయంలో మాత్రం ఎప్పటికపుడు ఏదొక అంశం సోషల్ మీడియాలో హైలైట్ అవుతుంది. కానీ లేటెస్ట్ గా మహేష్ అభిమానుల ఆగ్రహానికి రష్మిక గురయ్యింది.

తాను రీసెంట్ గా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సూపర్ స్టార్ మహేష్ బాబు సినిమాలు మర్చిపోయింది. ఆమెకి తాను లైఫ్ లో చూసిన మొదటి సినిమా ఏది అంటే తమిళ సూపర్ హిట్ చిత్రం "ఘిల్లి" అని చెప్పుకొచ్చింది. నేను ఎప్పుడు నుంచో దళపతి విజయ్ ఫ్యాన్ అని ఆ సినిమానే మొదట చూసాను అని చెప్పింది. కానీ ఈ చిత్రం మహేష్ బాబు నటించిన పోకిరి సినిమాకి రీమేక్ అని తర్వాత తెలిసిందని చాలా కాన్ఫిడెంట్ గా చెప్పేసింది రష్మిక.

దీనితో ఈ పాయింట్ సోషల్ మీడియాలో మహేష్ ఫ్యాన్స్ కి ఆగ్రహం తెప్పించింది. మహేష్ బాబు సినిమా "ఒక్కడు" కి రీమేక్ గా "ఘిల్లి"ని విజయ్ చేశారని.. దానిని కూడా రష్మిక ఇలా మార్చేయడం బాలేదు అంటూ సూపర్‌స్టార్ అభిమానులు మండిపడుతున్నారు. మినిమమ్ ఓ తెలుగు స్టార్ సినిమాల గురించి ఐడియా లేదు అన్నట్టుగా ఏకీపారేస్తున్నారు. అలాగే ఇతర నెటిజన్స్ కూడా రష్మిక ఇలా అనేసింది ఏంటి అని కూడా నవ్వుకుంటున్నారు.

నిజానికి విజయ్ .. మహేష్ బాబు చేసిన పోకిరి సినిమాని కూడా రీమేక్ చేసి తమిళ్ లో హిట్ కొట్టాడు. మరి రష్మిక ఆ రెండు సినిమాల విషయంలో కన్ఫ్యూజ్ అయ్యిందో ఏమో కానీ ఇపుడు ఇలాంటి సమాధానం చెప్పి బుక్కయ్యిపోయింది. ఘిల్లి సినిమా నుంచి చార్ట్ బస్టర్ సాంగ్ అపిడి పోడే పోడే సాంగ్ కి చాలా సార్లు డాన్స్ చేశాను అంటూ కూడా చెప్పుకొచ్చింది. మరి మహేష్ బాబుతో కూడా సరిలేరు నీకెవ్వరు అనే సినిమా చేసింది కానీ మహేష్ బాబు ఏయే సినిమాలు చేసాడో అనేది రష్మికకు తెలియకపోవడం మాత్రం ఆశ్చర్యకరం.

# బచ్చల మల్లి మూవీ రివ్యూ అండ్ రేటింగ్

చిన్నతనంలో చదువుల్లో బచ్చల మల్లి (అల్లరి నరేష్) టాప్ స్టూడెంట్ మాత్రేమే కాకుండా పదో తరగతిలో మెరిట్ స్టూడెంట్. అయితే ఓ కారణంగా తండ్రిపై విపరీతమైన ద్వేషం పెంచుకొంటాడు. తన తల్లికి తండ్రి చేసిన అన్యాయానికి మానసికంగా చలించిపోవడమే కాకుండా వీధి రౌడీగా మారిపోతాడు. మద్యం, మగువలకు అలవాటు పడి జీవితాన్ని నాశనం చేసుకొంటాడు. అలాంటి పరిస్థితుల్లో మల్లి జీవితంలోకి కావేరి (అమృత అయ్యర్) వస్తుంది.


ఉన్నత చదువులు చదువుతాడునుకొన్న మల్లీ జీవితం రోడ్డు పాలు కావడానికి కారణమేమిటి? తండ్రిపై పీకల్లోతు ద్వేషాన్ని ఎందుకు పెంచుకొన్నాడు? తండ్రిపై కోపం తన జీవితంపై ఎలాంటి ప్రభావం చూపించింది? కావేరి తన జీవితంలోకి వచ్చిన తర్వాత జరిగిన సంఘటనలు ఎఫెక్ట్ ఏమిటి? జీవితాన్ని అస్తవ్యస్తం చేసుకొన్న మల్లీ ప్రేమను కావేరి ఫ్యామిలీ అంగీకరించిందా? మల్లి జీవితం గాడిన పడిందా? పోలీస్ అధికారి లక్ష్మీ నారాయణ (రావు రమేష్), గణపతి రాజు (అచ్యుత్ కుమార్) పాత్రలు ఏమిటి? అనే ప్రశ్నలకు సమాధానమే బచ్చల మల్లి సినిమా కథ.

గాడి తప్పిన మల్లీ జీవితం గురించి చెప్పే ప్రయత్నంలో ఉత్తమ విద్యార్థి లైఫ్ ఎలా ఊగిసలాడిందనే పాయింట్‌తో ఎమోషనల్‌గానే దర్శకుడు సుబ్బు మంగాదేవి మొదలుపెట్టాడు. కానీ రొటీన్ సన్నివేశాలు, కొత్తదనం లేని కథ, కథనాల కారణంగా ఏదో పాత సినిమా చూస్తున్నామనే ఫీలింగ్ కల్పించినప్పటికీ.. మధ్యలో కొన్ని సీన్లు హృదయానికి టచ్ అయ్యేలా రాసుకోవడం ఆయన ప్రతిభకు అద్దం పట్టిందని చెప్పవచ్చు. రకరకాల ఎమోషన్స్‌తో ప్రీ క్లైమాక్స్ వరకు కథను లాగినట్టు అనిపించినా.. చివరి 20 నిమిషాల్లో స్టోరీని గ్రిప్పింగ్‌గా, ఎమోషనల్‌గా, గుండెను పిండేసేలా చేసిన విధానంతో ఫుల్ మార్కులు కొట్టేశాడనిపిస్తుంది.

కమెడియన్‌గా ముద్ర వేసుకొన్నప్పటికీ.. ప్రాణం, గమ్యం, శంభో శివ శంభో, మహర్షి లాంటి సినిమాలతో నటుడిగా తనలోని మరో కోణంతో విశేషంగా అభిమానులు సంపాదించుకొన్న యాక్టర్ అల్లరి నరేష్. తనలోని నటుడిని బయటకు లాగే ప్రయత్నంలో చేసిన చిత్రం బచ్చల మల్లి సినిమాగా చెప్పుకోవచ్చు. మల్లిగా తన పాత్రలో పరకాయ ప్రవేశమే చేశారనే చెప్పాలి. కమెడియన్ నరేష్‌కు ఎక్కడా పొంతనా ఉండదు. ప్రీ క్లైమాక్స్ నుంచి చివరి సీన్ వరకు సినిమాను ఓ రేంజ్‌లో నిలబెట్టడమే కాకుండా అవార్డు విన్నింగ్ ఫెర్ఫార్మెన్స్ ఇచ్చారని చెప్పవచ్చు. అల్లరి నరేష్ కెరీర్‌లో మరో బెస్ట్ మూవీగా ఈ సినిమాను చెప్పుకోవచ్చు.

సాంకేతిక విభాగాల విషయానికి వస్తే.. సినిమాటోగ్రఫి, మ్యూజిక్, యాక్షన్ కోరియోగ్రఫి ఈ సినిమాకు ప్లస్ పాయింట్స్. తుని పరిసర ప్రాంతాలను అందంగా తెరకెక్కించారు. విశాల్ చంద్రశేఖర్ బ్యాక్ గ్రౌండ్ స్కోర్ బాగుంది. పాటలు అంతగా ఆకట్టుకోలేకపోయాయి. చోటా కే ప్రసాద్ ఎడిటింగ్ సినిమాను గ్రిప్పింగ్‌గా మార్చింది. ఉత్తమ చిత్రాలను అందించే రాజేశ్ దండ అనసరించిన నిర్మాణ విలువలు బాగున్నాయి.

బచ్చల మల్లి సినిమా గురించి ఫైనల్‌గా చెప్పాలంటే.. అల్లరి నరేష్ పెర్ఫార్మెన్స్, యాక్షన్ సన్నివేశాలు, అమృత అయ్యర్‌తో ఎమోషనల్ లవ్ ట్రాక్, ప్రీ క్లైమాక్స్ నుంచి వచ్చే ఎమోషనల్ ఎపిసోడ్ సినిమాకు ప్లస్ పాయింట్స్. పాత కథే అయినప్పటికీ.. భావోద్వేగాలు కొన్ని చోట్ల బలంగా వర్కవుట్ అయ్యాయి. అచ్యుత్ కుమార్ పాత్రను మధ్యలోనే వదిలేయడం వల్ల కన్ఫ్యూజన్ రేకేత్తుతుంది. హరితేజ ట్రాక్ చాలా బాగుండటమే కాకుండా సీరియస్‌గా నడిచే కథలో కొంత వినోదాన్ని జొప్పించేలా చేసింది. మంచి కంటెంట్, పెర్ఫార్మెన్స్‌కు స్కోప్ ఉన్న సినిమా. ఈ వారం థియేటర్‌లో చూడదగిన సినిమాల్లో ఒకటి. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామాలను ఇష్టపడే వారికి తప్పకుండా నచ్చుతుంది



PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com